17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 3 మార్చి 2024
పేజీలు : 10

# నేడు పల్స్ పోలియో వ్యాక్సిన్



- ఐదేళ్లలోపు పిల్లలకు చుక్కల మందు
- మేడ్చల్ జిల్లాలోని 4,87,253 లక్షల పిల్లలకు ఇమ్యునైజేషన్
- జిల్లాలో 1,093 బూతుల ఏర్పాటు
- వంద శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలి
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: రఘు నాథ స్వామి

3లో

# భారతీయ సనాతన ధర్మం గొప్పది

- దేశం ముందుకెళ్లాలంటే పిల్లల ఆరోగ్యం ముఖ్యం : మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి
- వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్‌లో కళాకృతి కార్యక్రమం
- ఆకట్టుకున్న విద్యార్థుల ఆటాపాటలు





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 2) ః భారతీయ సనాతన ధర్మం చాలా గొప్పదని భారతీయ జనతా పార్టీ నాయకులు, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. చేవెళ్లలోని వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ కళాకృతి పేరుతో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అసత్యం నుంచి సత్యానికి, చీకటి నుంచి వెలుగులోనికి, మృత్యువు నుంచి అమరత్వానికి విడిచి పెట్టమన్న ఈమాటలు సనాతన ధర్మంలోనివన్నారు. ఈ ఆలోచనలు నాలుగైదు వేల సంవత్సరాల క్రితం నుంచి ఉన్నాయన్నారు. వీటికి కుల,మతాలకు సంబంధం లేదన్నారు. ఇంత గొప్ప ఆలోచనలు కేవలం భారతదేశానికి మాత్రమే కలవన్నారు. అణుశక్తిని కనిపెట్టింది యూరప్ కాదని, వేలాది సంవత్సరాల క్రితం భారత్ కనిపెట్టిందన్నారు. ఎన్నో కారణాలతో భారతదేశ గొప్పతనం, సైన్స్ మర్చి పోయామన్నారు. ఆ క్రమంలో స్వాతంత్ర్యం కూడా కోల్పోయమన్నారు. అయితే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ముందుకు సాగుతున్నామన్నారు. గత పదేళ్లలో భారతదేశం ఏవిధంగా ఉండేదో గుర్తిం చారన్నారు. భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉండా లన్నారు. నేషన్స్ ఫస్ట్ దృక్పథంతో ముందుకు సాగు తుండడంతో పదేళ్లలో పది నుంచి ఐదో స్థానానికి వచ్చామన్నారు. ఇంకో రెండేళ్లు ఉంటే మూడో స్థానానికి వచ్చేస్తామన్నారు. 2047నాటికి స్వాతం త్ర్యం వచ్చి వందేళ్లు అవుతుందన్నారు. మిగతా 2లో

# ధరణి స్పెషల్ డ్రైవ్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- తాత్కాలికంగా సోమవారం ప్రజావాణి రద్దు
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 02)ఃధరణి భూ సమస్యలపై నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సి. నారా యణరెడ్డి తెలి పారు. శనివారం ఆయన ధరణి స్పెషల్ డ్రైవ్ పై రెవెన్యూ అధికారులతో టెలి కాన్ఫరెన్సు నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని గ్రామాల్లో ధరణిలో ఏర్పడినటువంటి సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలి అన్నారు. మార్చ్ 9వ తేదీ వరకు జరిగే ధరణి స్పెషల్ డ్రైవ్ తేదీల వారీగా అధికారులు గ్రామాల్లో పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు. పెండింగ్ ఉన్న ధరణి భూముల పరిష్కారానికి మండలానికి మూడు బృందాల చొప్పున అధికారులు నియమించి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. మిగతా 3లో

# ధరణి సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్

-ఈ నెల 9 వరకు నిర్వహణ - స్పెషల్ డ్రైవ్‌ను సమర్థవంతంగా అమలు చేయాలి

-మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 02)ః ధరణి పెండింగ్ సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్ సమర్థవంతంగా నిర్వహించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. నిర్ణీత గడువు లోపు ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకు ఈ నెల 9 వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు.

# ప్రమాదాలకు అడ్డాగా మారుతున్న జల్‌పల్లి

- ప్లాస్టిక్ గోడౌన్‌లో భారీ అగ్ని ప్రమాదం
- అనుమతులకు విరుద్ధంగా విచ్చల విడిగా వెలుస్తున్న పరిశ్రమలు




జల్‌పల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 02): జల్ పల్లి మున్సిపాలిటీలో అనుమతులు లేకుండా విచ్చలవిడిగా వెలుస్తున్న పరిశ్రమలతో ప్రమాదాలకు అడ్డగా మారుతున్నాయి. దీనితో స్థానిక ప్రజలు అనుమతులు లేని పరిశ్రమలు ఇండ్ల మధ్యలో ఉండటంతో భయభ్రాంతులకు గురవుతున్నారు. ఏ రాత్రి ఎప్పుడు ఏలాంటి ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీ 17వ వార్డులో ప్లాస్టిక్ గోడౌన్ లో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఉదయం 6 గంటల నుంచి భారీ పొగలు రావడంతో స్థానికులు పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానికుల సమాచారంతో పహాడి షరీఫ్ ఎస్సై భాస్కర్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ పరిధిలో శా పురం కి చెందిన ఆసిఫ్ రెండు సంవత్సరాల నుండి ట్రేడింగ్ కంపెనీ పేరుతో ప్లాస్టిక్ గోడౌన్ సంస్థను ఏర్పాటుచేసి పరిశ్రమను నడిపిస్తున్నాడు.కానీ స్థానిక మున్సిపల్ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా గోడౌన్ నిర్వహిస్తున్నట్టు స్థానికుల సమాచారం.ఇది ఇలా ఉండగా మున్సిపల్ పరిధిలో అనుమతులు లేని పరిశ్రమలు అనేకంగా ఉన్నాయని వీటి పైన మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేని కారణంగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని కాలనీవాసులు తెలుపుతున్నారు.ప్లాస్టిక్ పరిశ్రమలే కాకుండా అనుమతులు లేని అనేక పరిశ్రమలు జల్ పల్లి మున్సిపాలిటీలో ఉన్నాయని వాటి వలన అనేక దీర్ఘకాలిక రోగాలు ప్రబలుతున్నాయని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు.ఇలాంటి పరిశ్రమలపై చర్యలు చేపట్టి జల్ పల్లి మున్సిపాలిటీని స్వచ్ఛ మున్సిపాలిటీగా అభివృద్ధి చెందే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు స్థానిక ప్రజలు. కానీ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకున్న స్థానిక నాయకులు అధికారులు ఎలాంటి స్పందన లేకుండా వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, నాయకులు ఇలాంటి పరిశ్రమలపై చర్యలు తీసుకోని, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరుతున్నారు స్థానికులు.



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ మార్చి (02) : శాసన సభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకల సందర్భంగా శనివారం సమీకృూఎత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో ప్రభుత్వపరంగా అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలలో కలెక్టర్ కె.శశాంక పాల్గొని, శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో శాసన సభ స్పీకర్ గా డి.శ్రీపాదరావు అందించిన సేవలను ఈ సందర్భంగా స్మరిస్తూ ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, భూపాల్ రెడ్డి, జిల్లా క్రీడల అభివృూఎద్ధి అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తుల పరిశీలనలో వేగం పెంచండి

## జిల్లా అధికారులు తాసిల్దారులతో సమావేశంలో కలెక్టర్ శశాం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (మార్చి 2) : పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయడంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండ బాధ్యతగా పని చేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ శశాంక సూచించారు. శనివారం సమీకృూఎత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక ధరణి దరఖాస్తుల పరిశీలన, ప్రభుత్వ భూములు రక్షణపై రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ధరణి పోర్టల్ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఏ విధంగా పరిష్కరించాలి అనే విషయం పై ఆర్డీఓలకు, తహసీల్దార్లకు, ధరణి ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గడువు లోపల పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి ఆన్లైన్ లోనే కాకుండా ఫైల్స్ రూపంలో కూడా నిర్వహించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రిపోర్టులను పరిశీలించి సంబంధిత నివేదికలతో పూర్తిస్థాయిలో కలెక్టరేట్ కు సమర్పించాలని అన్నారు. ప్రభుత్వం పెండింగ్ దరఖాస్తుల పరిశీలనకై మార్చి 1వ తేదీ నుండి 9వ తేదీ వరకు పెండింగ్ సమస్యలు పరిష్కరించేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టినందున, చాల బాధ్యతతోపాటు వేగవంతంగా ఈ స్పెషల్ డ్రైవ్ ను పూర్తీ చేయాలన్నారు. ప్రతి మండలంలోని గ్రామాల వారీగా ప్రభుత్వ భూముల వివరాలు ప్రతి తహసీల్దార్ వద్ద ఉండాలని, ధరణి దరఖస్తులను అందుబాటులో ఉన్న రికార్డుల ద్వారా పరిశీలించి పూర్తి చేయాలన్నారు. మాడ్యూల వారీగా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, మీకు ప్రతి దరఖాస్తును పరిష్కరించేలా చర్యలు చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ధరణి ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సనాతన ధర్మం గొప్పది

**మొదటిపేజీ తరువాయి...** ఆ సమ యానికి ప్రపంచంలోనే భారతదేశం నెంబర్‌వన్‌గా ఉండాలన్న ధ్యేయంతో ప్రధానమంత్రి నరేంద్రమోడీ అడుగులు వేస్తున్నారన్నారు. మన పిల్లలే మన భవిష్యత్తు అన్నారు. దేశం ముందుకు వెళ్లాలంటే పిల్లల ఆరోగ్యం ముఖ్యమని తెలిపారు. దీంతో పాటు మంచి విద్య అవసరమన్నారు. ఈవిషయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ప్రపంచంలో అతిపెద్ద కంపెనీల సీఈవోలు, ఎండీలు భారత్‌కు చెందిన వారేనన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ కంపెనీలే ఇందుకు ఉదాహరణ అన్నారు. గతంలో నాలెడ్జ్‌కు ప్రాధాన్యత ఉండేదన్నారు. ఇప్పుడు కమ్యూనికేషన్‌కు ప్రాధ్యానత పెరిగిందన్నారు. అందుకే ఏం మాట్లాడినా కాన్ఫిడెన్స్‌తో మాట్లాడాలన్నారు. సీబీఎస్ఈ సిలబస్ ఉన్న ఈ స్కూల్‌చేవెళ్లలో ఉండటం సంతోషంగా ఉందన్నారు. భాష, సంస్కృతి సంప్రదాయాలను మర్చిపోకూడదన్నారు. మా తండ్రి ఎంత ఎత్తుకు ఎదిగినా గ్రామాన్ని మర్చిపోలేదని తెలిపారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో వివేకానంద ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మెన్ కె.నరేష్, బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు విష్ణువర్దన్‌రెడ్డి, కరస్పాండెంట్ లావణ్యనరేష్, డైరెక్టర్ హన్మంత్‌రావు, మౌనికావెంకట్‌రెడ్డి, హరికృష్ణ, ప్రిన్సిపాల్ మానసచౌదరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఎన్నికల విధులు నిర్వహించడానికి సిబ్బంది వివరాలు ఇవ్వండి

## - జిల్లా అధికారులు, ఆర్డీవోల సమావేశంలో కలెక్టర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (మార్చి 02) : రానున్న పార్లమెంటు ఎన్నికలలో విధులు నిర్వహించుటకు వివిధ శాఖల సిబ్బందికి సంబంధించి పూర్తి వివరాలు అందజేయాలని జిల్లా కలెక్టర్ శశాంక అధికారులకు సూచించారు. శనివారం సమీకృూఎత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక ఆర్డీఓలు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పార్లమెంటు ఎన్నికలలో విధులు నిర్వహించుటకు ఆయా శాఖల ద్వారా అందించే సిబ్బంది వివరాలు పూర్తి స్థాయిలో అందించాలని సూచించారు. సిబ్బందికి సంబంధించిన ఇంటి చిరునామాలు, ఎపిక్ కార్డుల వివరాలు తప్పనిసరిగా అందించాలని, ఇంకా వివరాలు అందించని శాఖల వారు వెంటనే జిల్లా పరిశ్రమల శాఖ వారికి అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, ఆర్డీఓలు సూరజ్ కుమార్, రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గీతారెడ్డి, డీసీసీఓ ధాత్రి దేవి, ఎల్. డి. ఎమ్. కుసుమ, జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, డీపీఓ సురేష్ మోహన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వర్ రావు, ఎన్నికల విభాగం అధికారి సైదులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మోడీ ప్రధానిగా హ్యాట్రిక్ సాధించడం ఖాయం

## బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు టీ యదిష్



మహేశ్వరం మేజర్ న్యూస్ (మార్చి 7): భారత దేశాన్ని ప్రపంచాన్ని శాసించేశక్తిగా తీర్చిదిద్దిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందని రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షులు టి యాదిష్ అభిప్రాయపడ్డారు. శని వారం యాధిష్ మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ.. గతంలో దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ అమెరికా రష్యా లాంటి అగ్ర దేశాల ముందు చేతులు జోడించి నిలుచుంటేనేటి ప్రధాని మోడి ఆ దేశాల నుండివారే స్వయంగా స్నేహం కోరే స్థాయికి తీసుకు వచ్చారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎన్టిఎ కూట మి 400 స్థానాలు సాధించటం ఖాయం అని అన్నా రు. కాంగ్రెస్ పార్టీకి 60 స్థానాలు దక్కితే విజయం సాధించినట్టేనని అన్నారు.గత 500 సంవత్సరాలుగా పరిష్కారం కాని అయోధ్య సమస్యను ఎటువంటి అలజడి లేకుండా పరిష్కరించిన ఘనత మోడికి దక్కుతుందని అన్నారు. దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలపటం కోసం 24 గంటలలో 18 గంటల పాటు కృషి చేస్తున్న మహోన్నత వ్యక్తి మోడి అని అన్నారు. ఉత్తరాది రాష్ట్రాలతో పాటు దక్షిణాది రాష్ట్రాలలో బిజెపి పాగా వేయటం ఖాయం అని అన్నా రు. తెలంగాణాలో 10 స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుందన్న జోస్యం చెప్పారు. పార్లమెంటు ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ మునిగిపోవడం అని అన్నారు. తెలంగాణాలో త్వరలో కమల వికాసం జరగనుందని అన్నారు. పేద ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేస్తున్న మోడికి ప్రతి భారతీయుడు అండగా నిలవాలని సూచించారు.దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తున్న ఏకైకపార్టీ బిజెపి అని అన్నారు.



# బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు అన్యాయం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్

యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 02): బిఆర్ఎస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ ఆరోపించారు. శనివారం అనంతరం ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు శుభవార్త తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీ నోటిఫికేషన్ వేయడం ద్వారా నిరుద్యోగుల్లో ఆనంద ఉత్సాహం పెరిగింది. కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరుద్యోగులకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కొలువుల జాతర సాగుతుందని తెలిపారు. నిరుపేదలకు ఆరు గ్యారంటీల సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం నిరుద్యోగుల కోసం నిరంతరం పని చేసే నాయకుడని గుర్తు చేశారు.

# కమిషనర్‌కి శుభాకాంక్షలు తెలిపిన సూర్ రెడ్డి కృష్ణారెడ్డి

జల్‌పల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 02): జల్ పల్లి మున్సిపల్ నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన వాణి రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన జల్ పల్లి మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు సూర్ రెడ్డి కృష్ణారెడ్డి.



# ప్రజా ఇబ్బందులను గుర్తించి ప్రమాదకరంగా మారిన చెట్ల తొలగింపు

- మాజీ ఉపసర్పంచ్ నీరటి రవీందర్ సొంత నిధులతో నర్సప్పగూడ నుండి చేగూర్ రహదారిలో రోడ్డుకిరువైపులా ప్రమాదకరంగా మారిన కంపచెట్ల తొలగింపు
- కంపచెట్ల తొలగింపుతో ఇబ్బందులు వైదొలిగి ఆనందం వ్యక్తం చేస్తున్న స్థానికులు



నందిగామ, మేజర్‌న్యూస్ (మార్చి 02): నందిగామ మండలం నర్సప్పగూడ నుండి చేగూర్ (టెక్స్ పార్క్ )రోడ్డులో గతకొంత కాలంగా నిర్వాహణ కొరవడి రోడ్డుకిరువైపులా కంపచెట్లు ప్రమాదకరంగా మారి వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఈ మేరకు ప్రజలు, వాహనదారుల ఇబ్బందులను గుర్తించిన తాజా మాజీ ఉపసర్పంచ్ నీరటి రవీందర్ శనివారం స్థానిక నాయకులతో కలిసి తన సొంత నిధులతో జెసిబి వాహనం ద్వారా రోడ్డుకిరువైపులా ప్రమాదకరంగా మారిన కంపచెట్లను తొలగింపజేశారు. దీంతో వాహనదారులు, స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తూ మాజీ ఉపసర్పంచ్ నీరటి రవీందర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# నేడు పల్స్ పోలియో వ్యాక్సిన్

మొదటిపేజీ తరువాయి...

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 02)ః జిల్లాలో పల్స్ పోలియో వ్యాక్సినేషన్ కార్యక్రమం పోలియో వ్యాధి నివారణలో భాగంగా ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని మార్చి 3న,ఆదివారం ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు 90శాతం పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని డీఎంహెచ్‌వో డాక్టర్: రఘు నాథ స్వామి తెలిపారు. ఇది మూడు రోజుల పాటు కొనసాగిస్తామన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా:సరస్వతి, డా: కౌశిక్ ల తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఇది ఒక ప్రతిష్టాత్మకమైన, ప్రత్యేకమైన కార్యక్రమమన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 7 గంటలకు మొదలు పెట్టి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగుతుందన్నారు. పిల్లలందరికీ ఒకే రోజు పోలియో చుక్కలు వేయా లన్నది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమనీ అలాగే, ఈ కార్యక్రమం రెగ్యులర్‌గా నిర్వహించే దానికి అదనమని కూడా డా: రఘునాథ స్వామి వెల్లడించారు. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ లలో పోలియో కేసులు వస్తున్నందున దీని నివారణకు ప్రపంచ ఆరోగ్య సంస్థ కంకణం కట్టుకుందని డా. రఘునాథ స్వామి పేర్కొంటూ, వంద శాతం లక్ష్యాన్ని సాధించే లక్ష్యంతో పోలియో చుక్కల పంపిణీ ని ముందుకు తీసుకుపోతున్నా మన్నారు. ఇందుకు సంభందించి జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో పోలియో చుక్కలు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలోని ఐదేళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేసేందుకు గానూ జీహెచ్ ఎంసీ పరిధిలో నాలుగు రోజుల పాటు, అలాగే, గ్రామీణ ప్రాంతంలో మూడు రోజుల పాటు ఈ ప్రక్రియను నిర్వహించనున్నామని డి.ఎం.హెచ్.వో తెలిపారు.

**జిల్లాలో ఐదేళ్ల లోపు పిల్లలు 4,87,253 మంది:**

మేడ్చల్ జిల్లాలో పోలియో చుక్కలు వేసేందుకు ఐదేళ్ల లోపు పిల్లలు 4,87,253 మంది ఉన్నారని గుర్తించామని ఆయన చెబుతూ, వీరందరికీ చుక్కలు పంపిణీ చేసేందుకు జిల్లా వ్యాప్తంగా 1, 093 బూతులను ఏర్పాటు చేశామన్నారు. మొదటి రోజు బూతుల వారీగా, ఆ తర్వాత ఇంటింటికీ తిరిగి పిల్లలందరికీ చుక్కలు వేస్తామన్నారు. ఇందుకు సంభందించి సిబ్బందికి శిక్షణ కూడా ఇచ్చామన్నారు.

**హై రిస్క్ ఏరియాలలో మొబైల్ వాహనాలు ఏర్పాటు:**

జిల్లాలోని హై రిస్క్ ఏరియాలను కవర్ చేయటానికి మొబైల్ టీమ్స్ ఏర్పాటు చేశామని, వీరు మొబైల్ వాన్స్ ( 39 ) లో ఇంటింటికీ తిరిగి పోలియో చుక్కలు వేస్తారన్నారు.

**ఉప్పల్ నియోజక వర్గం లో ప్రారంభం:**


డా.రఘునాథ స్వామి

ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ నియోజక వర్గంలో ప్రారంభిస్తామని రఘునాథ స్వామి వెల్లడిస్తూ, స్థానిక ఎమ్మెల్యే తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. అలాగే, మిగిలిన ప్రాంతాలలో కూడా స్థానిక ప్రజా ప్రతినిధులను ఇందులో భాగస్వాములను చేస్తామన్నారు. ప్రజల్లో అవేర్ నెస్ కల్పించేందుకే ప్రజా ప్రతినిధులను ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ ప్రక్రియను బూత్ ల వారీగా ఎప్పటికప్పుడు వెబ్ పోర్టల్ లో ఆన్లైన్ లో అప్డేట్ చేస్తామన్నారు. పోలియో చుక్కలు వేసిన వారి చిటికిన వేలు కు మార్క్ వేస్తామని డి.ఎం.హెచ్.వో రఘునాథ స్వామి పేర్కొంటూ, మార్క్ లేని వారు ఎవరైనా కనపడితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు.

## తాండూరులో ఆరు మంది మట్కారాయుళ్లు అరెస్ట్

### ● టౌన్ సిఐ సంతోష్ కుమార్ వెల్లడి


మట్కా రాయుళ్లు అరెస్ట్ఇన దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 02)ః తాండూరు పట్టణంలోనీ పాత తాండూరులో గల అంబేద్కర్ పార్క్ ఏరియాలో మట్కా ఆడుతున్న ఆరు మంది నీ శనివారం నాడు తాండూరు టౌన్ పోలీస్ లు అరెస్ట్ చేశారు నమ్మదగిన వ్యక్తులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీస్‌లు వెళ్లి రైడ్ చేసి పట్టుకున్నారు అరెస్ట్ ఇన వారిలో సమ్మర్, జోయెద్దిన్, కాజపష, రాజు, జగ్గప్ప, ఇలియాస్‌లు ఉన్నారు వారి నుండి ఏడు వేల ఐదు వందల అరవై రూపాయాలు స్వాధీనం చేసుకున్న మని తాండూరు టౌన్ సిఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు డబ్బులతో పాటు ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నం అని ఆయన చెప్పారు పేకాట మట్కా జూదం లాంటివి అడి ఆర్థికంగా నష్ట పోవద్దు అని సిఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు ఇలాంటి వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.

## డీఎస్పీ బాలకృష్ణ రెడ్డిని కలిసిన శ్రీనివాస్ రెడ్డి



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 02)ః తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సోదరుడైన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నేత అర్‌బిఓఎల్ యజమాని అయిన శ్రీనివాస్ రెడ్డి శనివారం నాడు తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డినీ మర్యాద పూర్వకంగా కలిసారు. తాండూరులోనీ డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి శ్రీనివాస్ రెడ్డి డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి కి పుష్ప గుచ్చం అందజేశారు. తాండూరు ప్రాంతంలోని వివిధ విషయలపై చర్చించారు.

## ధరనీ సమస్యల పరిష్కారానికి స్పెషల్ డ్రైవ్

మొదటిపేజీ తరువాయి...


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం పొట్రూ

శనివారం కలెక్టరేటులోని విసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్‌పై అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... ధరణి పోర్టల్ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఏ విధంగా పరిష్కరించాలి అనే విషయం పై ఆర్డీఓలకు, తహసీల్దార్లకు, ధరణి ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. గడువు లోపల పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ధరణి పోర్టల్ లో ఉన్న మాడ్యూల్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రతి ఒక్క మాడ్యూల్ గురించి వివరంగా తెలియపరచడం జరిగింది. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి ఆన్లైన్ లోనే కాకుండా ఫైల్స్ రూపంలో కూడా నిర్వహించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రిపోర్టులను పరిశీలించి సంబంధిత నివేదికలతో పూర్తిస్థాయి లో కలెక్టరేట్ కు సమర్పించాలని అన్నారు. చాల జాగరూకతతో పాటు వేగవంతంగా ఈ స్పెషల్ డ్రైవ్ ను పూర్తీ చే యాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ధరణి ఆపరేటర్లు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఈశ్వర దేవాలయ వార్షికోత్సవం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం

### ● 5 నుండి 8 వరకు వివిధ కార్యక్రమాలు
### ● ఆలయ కమిటీ సభ్యుల వెల్లడి


ముస్తాబైన దేవాలయం

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 02)ః తాండూరు మండల పరిధిలోని గౌతపూర్ గ్రామ పరిధిలో వెలిసిన శ్రీ ఈశ్వర దేవాలయ వార్షికోత్సవం ఈ నెల 5 నుండి 8 వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, వాలి శాంతి కుమార్, శివ శంకర స్వామి, జొన్నల బసవరాజ్, వాలి శ్రావణ్ కుమార్, వాలి వినోద్ కుమార్ గంగ శ్రావణ్ కుమార్, చెన్ వీరయ్య స్వామి, ప్రభు శంకర్ వడ్ల, సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5వ తేదీన ఉదయం ఐదు గంటలకు స్వామివారికి అభిషేకం,10:30 నిమిషాలకు పార్వతి పరమేశ్వర్ల కళ్యాణోత్సవం పార్వతి తరపున జొన్నల శివ జ్యోతి వినోద్ కుమార్ పరమేశ్వరుని తరపున పత్తి స్వాతి సందీప్ కుమార్ పాల్గొని కళ్యాణోత్సవం నిర్వహిస్తారు. భక్తులు స్వామి వారికి అభిషేకాలు ప్రత్యేక పూజ లు నిర్వహించేవారు దేవాదాయ కమిటీ సభ్యులను సంప్రదించాలని పేర్కొన్నారు. 8న ఉదయం 4 గంటల నుండి రుద్రాభిషేకం పంచామృత అభిషేకం, ప్రత్యేక దర్శనాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీస్‌లు



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 02)ః వికారాబాద్ జిల్లా కలెక్టర్ సామాన్యులకు ఇసుక అందుబాటులోకి తీసుకో రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నుండి 600 రూపాయలు డీ డీ కట్టి అనుమతులు తీసుకొని ఇంటిదగ్గర పనులు ఇంటి నిర్మాణాలు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించిన ప్రభుత్వం వాటిని ఆసరాగా తీసుకొని ఇసుక మాఫియా బకాసురులు అనుమతులు ఒకచోట ఇసుక డంపింగ్ చేయడం మరోకచోట చేస్తున్నారు. శనివారం కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇసుక టాక్టర్ పట్టుబడింది. ఎస్సై విట్టల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం శనేస్పూర్ గ్రామ సమీపంలో అనుమతులు ఒకచోట ఇసుక డంపింగ్ మరొకచోట చేస్తున్నడంతో టాక్టర్ పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

# ధరణి స్పెషల్ డ్రైవ్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి...

గ్రామాలలో ధరణిలో ఏర్పడినటువంటి సమస్యల వల్ల వాటి పరిష్కారానికి అధికారులు గ్రామాల్లో పర్యటించి వారి సమస్యలను నివృత్తం చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో రైతులు వారి సమస్యల పరిష్కార దిశగా అధికారులకు సహకరించాలని కోరారు.

**★తత్కలికంగా సోమవారం ప్రజావాణి రద్దు....**

జిల్లాలో స్థానిక సంస్థల శాసన మండలి ఎన్నిక ఉన్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు కలెక్టర్ నారాయణ రెడ్డి తెలిపారు. ఎన్నిక అనంతరం తదుపరి ప్రజావాణిని నిర్వహించే సమయాన్ని వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

## గ్లాంప్ ఇన్ విల్లే రీసార్ట్ నిర్వహకునిపై కేసు నమోదు



క్లోజ్ చేసిన రీసార్ట్

పూడూర్, మేజర్‌న్యూస్ (మార్చి 02)ః గ్లాంప్ ఇన్ విల్లే రీసార్ట్ నిర్వహకునిపై కేసు నమోదు చేయడం జరిగిందని పోలీస్ అధికారులు తెలిపారు. మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామ పరిధిలోని ఉన్న గ్లాంప్ ఇన్ విల్లే రీసార్ట్ గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా గత కొన్ని రోజుల నుండి కొనసాగుతుందన్నారు. గ్రామ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

## కర్ణాటక డీజిల్ తెలంగాణకు సరపర

### ● పట్టుబడ్డ వాహనం ● ఎస్ఐ విట్టల్ రెడ్డి

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 02)ః కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జనుగుర్తి ఎక్స్ రోడ్ సమీపంలో కర్ణాటక రాష్ట్రం మిరియానంలోని పెట్రోల్ బంకు నుండి అక్రమంగా వెయ్యి లీటర్ల డీజిల్ తరలిస్తున్న బుల్లోరా వాహనాన్ని బీట్ అధికారులు పట్టుకున్నారు. ఇలాంటి పత్రాలు చూపకపోవడంతో బుల్లోరా వాహనంపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ విట్టల్ రెడ్డి పేర్కొన్నారు.



# ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకం

**-ప్రధానోపాధ్యాయులు మహ్మద్ ఇలియాస్ -ఊరెళ్ల పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన**





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 2) ః ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమైనవని ఊరెళ్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ ఇలియాస్ అన్నారు. మండల పరిధిలోని ఊరెళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజాస్వామ్యంలో సమార్థవంతమైన నాయకుని ఎన్నుకోవడానికి ఎన్నికలు ఆయుధంలా పనిచేస్తాయని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమన్నారు. సాధారణ ఎన్నికలను నిర్వహించడానికి ఎన్నికల కమీషన్ నిర్వహించే వివిధ రకాల కార్యక్రమాల మాధిరిగానే పాఠశాలలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులచే గత మూడు రోజుల నుంచి వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్ మొదలుకొని ఫలితాల వరకు ఉండే వివిధ దశలను విద్యార్థులు చాలా చక్కగా నిర్వర్తించారు. విద్యార్థులే ఎన్నికల అధికారులుగా, పోలీసు అధికారులుగా వ్యవహరించి ఎన్నికలు జరిపించారు. పాఠశాల మానిటర్ ఎన్నిక కోసం నిర్వహించిన ఈ ఎన్నికల్లో మొత్తం 4విద్యార్థులు పోటీ పడగా 9వ తరగతి విద్యార్థి చరణ్‌తేజ్ 67ఓట్లతో విజయం సాధించాడు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉదయం ఓటింగ్ నిర్వహించి మధ్యాహ్నం కౌటింగ్ ప్రక్రియా నిర్వహించారు. మొత్తం 114ఓట్లు పోలయ్యాయి. 67ఓట్లతో చరణ్‌తేజ్ మొదటి స్థానంలో నిలువగా 29ఓట్లతో 8వ తరగతి విద్యార్థినీ సమీరాబేగం 2వ స్థానంలో నిలిచింది. ఈ ఎన్నికల్లో ఉపాధ్యాయులు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులకు ధృవీకరణ పత్రం అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులు రాజు మాట్లాడుతూ.... ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఎన్నికల్లో గ్రామాల్లోని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి కృషి చేయాలన్నారు. ఎన్నికల్లో 100శాతం పోలింగ్ జరిగేటట్లు చూడాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణ, ప్రకాష్‌రెడ్డి, చాముండేశ్వరి, అక్బర్, సుహాసీని ఉన్నారు.

# గన్ పార్క్ అమరవీరుల విగ్రహానికి పాలాభిషేకం

**- రాష్ట్ర యుత యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన - మహేశ్వరం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 02): 11,062 పోస్టులతో మెగా డి. ఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలియజేస్తూ గన్ పార్క్ అమరవీరుల విగ్రహానికి తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ.... నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపుతున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. గత బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తామని నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. గతంలో ఆ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విడుదలైన డీఎస్సీ తరువాత ఇన్ని రోజుల తర్వాత నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రకటించిందని అన్నారు. మహేశ్వరం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ... ఇచ్చిన మాట ప్రకారం జూన్ రెండు నెలల నోటిఫికేషన్ విడుదల చేశారని మాట తప్పని మడమ తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని భారత రాష్ట్ర సమితిలో రానున్న పార్లమెంటు ఎన్నికలలో ఆ పార్టీ ఓడిపోవడం ఖాయమని ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిన మోడీ ఈసారి ముటా ములే సర్దుకోవడం ఖాయమని అన్నారు. మోడీ ప్రైవేట్ పరం చేసిన ప్రభుత్వ రంగ సంస్థలను మళ్లీ ప్రభుత్వ పరం చేస్తామని అసెంబ్లీ ఎదుట ఉన్న గన్ పార్క్ అమరవీరుల విగ్రహానికి నివాళి అర్పించి పాలాభిషేకం చేసి ప్రతిజ్ఞ చేశారు.

## బీజేఎంసీలో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి

**కార్పొరేటర్ బుర్ర సాగర్‌గౌడ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 02) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో మంచినీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కార్పొరేటర్ బుర్ర సాగర్‌గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎండలు తీవ్ర స్థాయిలో ఉండటంతో కార్పోరేషన్‌లో మంచినీటి సమస్య రోజురోజుకు పెరిగిపోతుందని తెలిపారు. ఈ సమస్యను కార్పోరేషన్ జలమండలి అధికారులు దృష్టిలో పెట్టుకొని మంచినీటి సరఫరాలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. కార్పోరేషన్‌కు వస్తున్న మంచినీరు జలమండలి అధికారుల ధనదాహం కారణంగా గేటెడ్ కమ్యూనిటీలోకి పెద్ద పెద్ద అపార్టుమెంట్స్‌లోకి మంచి తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా కార్పోరేషన్‌లో వారానికి ఒక్క సారి కూడా మంచినీటి సరఫరా కావడం లేదని మండిపడ్డారు. దీంతో పాటు వారానికొకసారి సరఫరా చేసి మంచినీరు కూడా అర్ధరాత్రి రెండు, మూడు గంటల సమయాల్లో నీటిని సరఫరా వల్ల ప్రజలు నీటిని పట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. జలమండలి అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మంచినీటి సరఫరా పగటిపూట చేయాలని కోరారు. జలమండలి అధికారులు తమ వ్యవహార శైలీ మార్చుకోకపోతే కార్పోరేషన్ ప్రజలతో కలిసి జలమండలి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## రోడ్డు పనులను పరిశీలించిన మేయర్ పారిజాత నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 02): బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి రంగనాయకుల కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ....పనులు త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎం సి కార్పొరేటర్ యాతం పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ గౌడ్, అఫ్జల్ మహమ్మద్, రాముగౌడ్, కాలనీవాసులు కార్యకర్తలు, అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మోదీనే మళ్లీ ప్రధాని : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి2) దేశంలో మళ్లీ ప్రధానిగా నరేంద్రమోడీనే గెలుస్తారని కేంద్ర పర్యాటక మంత్రి ,రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం మహేశ్వరం మండల ఎంపీపీ కుండె వెంకటేష్ ఎన్నికైన సందర్భంగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములుతో కలిసి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి బీజేపీని గెలిపిచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాపయ్య గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగయ్య యాదవ్, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు యాదీష్,జిల్లా కిసాన్‌మోర్చ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్ ,ఎంపీటీసీలు మద్ది రాంరెడ్డి,అనితశ్రీనివాస్, అనురాధా, మాజీ సర్పంచులు , మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వరస్వామి ఆలయ వార్ష్ణికోత్సవాన్ని విజయవంతం చేయాలి

**-ఈనెల 7, 8 తేదిల్లో కొల్కులపల్లి రామలింగేశ్వర, దుర్గా, గణపతి, హనుమాన్ దేవాలయ ప్రథమ వార్షీకోత్సవ వేడుకలు -భక్తులంతా తరలివచ్చి విజయవంతం చేయాలి : ఆలయ వార్షికోత్సవ కమిటి నేత భట్టు కిషన్‌రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 02): మాడ్గుల మండలం కొల్కులపల్లిలో పునఃనిర్మితమైన రామలింగేశ్వరస్వామి, దుర్గాదేవి, గణపతి, హనుమాన్ దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఈనెల 7, 8 తేదిలలో నిర్వహించడం జరుగుతున్నట్లు రామలింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవ కమిటి నేత, కొల్కులపల్లి ఎంపిటిసి సభ్యులు భట్టు కిషన్‌రెడ్డి, కొల్కులపల్లి తాజా మాజీ సర్పంచ్ భట్టు అనురాధరెడ్డిలు తెలిపారు. రెండురోజులపాటు కొనసాగే ఉత్సవాల్లో భాగంగా ఈనెల 7న ఉదయం 7గంటల నుండి గణపతిపూజ, పుణ్యాహవాచనం, కలశస్థాపన, మూలవిగ్రహ అభిషేకం, అగ్నిప్రతిష్ఠ, సాయంత్రం 6గంటల నుండి అవాహిత దేవతా పూజలు, హోమాదులు, వేదస్వస్తి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని వారు వెల్లడించారు. అదే విధంగా ఈనెల 8న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం 5గంటలకు రామలింగేశ్వరస్వామివారికి అభిషేకాలు, సాయంత్రం 6గంటలకు శివపార్వతుల ఊరేగింపు, రాత్రి 12గంటల 06 నిమిషాలకు లింగోద్భవకాల అభిషేకం, అలంకరణ, మధ్యరాత్రి 1గంటలకు శివపార్వతుల కళ్యాణోత్సవం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించడం జరుగుతుందని భట్టు కిషన్‌రెడ్డి, అనురాధ రెడ్డిలు తెలిపారు. స్వామివారి కళ్యాణోత్సవ అనంతరం భక్తులకు తీంర్థప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందన్నారు. రామలింగేశ్వరస్వామి, దుర్గాదేవి, గణపతి, హనుమాన్ ఆలయ ప్రథమ వార్షీకోత్సవ వేడుకలను మండలంలోని అన్ని గ్రామాల భక్తులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆలయ వార్షికోత్సవ కమిటి నేత కిషన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అనురాధరెడ్డిలు కోరారు.

# శ్రీశైలంలోని శివ భక్తుల సేవలో తాండూరుకు చెందిన శంకర్ యాదవ్ మిత్ర బృందం

● అన్నదానంకు శ్రీకారం చుట్టిన శంకర్ యాదవ్

● 4 రోజుల పాటు అన్నదానం



తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 02): తాండూరు పట్టణానికి చెందిన శ్రీ సాయి పుత్ర హోమ్స్ అండ్ డెవలపర్స్ అధినేత శంకర్ యాదవ్ ప్రతి ఏటా మాదిరిగానే ఈ సరి కూడా అన్నదానం కార్యక్రమం కు శ్రీకారం చుట్టారు. శ్రీశైలంలోని శివ భక్తుల కోసం ఈ అన్నప్రసాద వితరణ కు నడుం బిగించారు. శ్రీశైలంలోని ఈ ఓ పెద్ది రెడ్డి చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని శనివారం నాడు ప్రారంభించారు. ఈ అన్నాదానం కార్యక్రమం ఈ నెల నాలుగోవ తేదీ వరకు చేపట్టనున్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలొ రోజుకు దాదాపుగా పది వేల మందికి అన్నాదాన ప్రసాదం చేస్తున్నారు. శంకర్ యాదవ్ తన మిత్ర బృందంతొ కలిసి రెండు రోజుల నుండి ఈ కార్యక్రమం చేపట్టారు. శ్రీశైల మల్లికార్జున, భ్రమరంబ దర్శనానికి వస్తున్న భక్తులకు అన్నదానం చేస్తున్నారు. గత ఏడేళ్ల నుంచి శంకర్ యాదవ్ ఈ అన్నదానం కార్యక్రమం చేస్తున్నారు. శంకర్ యాదవ్ సేవ కార్యక్రమాలు చేయడంలో ఎప్పుడు ముందజలో ఉంటారు యాదవ్ తన మిత్ర బృందంతొ కలిసి సేవ కార్యక్రమాలలో ముందుకు సాగుతుంటాయి సేవ కార్యక్రమాలు చేయడంలో శంకర్ యాదవ్ కు ఈ ప్రాంతంలో మంచి పేరు ఉంది ఈ అన్నా దానసేవ కార్యక్రమంలో బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు కందుకూరి రాజ్ కుమార్, బంటారం మాజీ ఎంపీపీ రాములు యాదవ్, మిత్రులూ విజయ్ కుమార్, ప్రభాకర్ గౌడ్, వినోద్, మనోహర్ యాదవ్, ప్రేమ్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి, మళ్ళప్ప, చెంగొల్ ఎంపీటీసీ రాములు, గోపాల్ రెడ్డి, శ్రీకాంత్, రఘునాథ్ రెడ్డి, సాయిరాం, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఎంఐఎం పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలి

ఆవిర్భావ దినోత్సవంలో పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్



ఆవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతున్న ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 2): ఎంఐఎం పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని పార్టీ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్ పిలుపునిచ్చారు. శనివారం ఎంఐఎం 66వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్బీ.గుల్షన్ మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలో ఎంఐఎం పటిష్టతకు కలిసికట్టుగా కృషి చేద్దామని, రాబోయే రోజుల్లో ఎంఐఎం సత్తా చాటాలన్నారు. పార్టీ కార్యకర్తలు ఎస్బీ.గుల్షన్‌ను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎండీ.ముర్తజా హుసేన్, షేక్ ఆబీద్, సయ్యద్ ముస్తఫా, ఎండీ.అజహర్, షేక్ రుమాన్, ఎండీ.సర్తాజ్ హుసేన్, షస్త్రక్ అహ్మద్, ఎండీ.అమేర్ హుసేన్, ఎండీ.షాబాజ్, ఎండీ.జాఫర్‌ఖాన్, ఎండీ.సలీం, ఎండీ.రవూఫ్, రమేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

– పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



ఘట్ కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 02) : నిర్మాణ పనులలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి హెచ్చరించారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలోని జనరల్ వైకుంఠధామం నిర్మాణ పనులను శనివారం మున్సిపాలిటీ ఏఈ నరేష్ కుమార్‌తో కలసి పరిశీలించారు. ఈ మేరకు చైర్మన్ మాట్లాడుతూ 50లక్షల సాధారణ నిధులతో చేపడుతున్న వైకుంఠ ధామం నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను సూచించారు. త్వరలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలతో ప్రజలకు వైకుంఠ ధామం అందుబాటులోకి రానున్నదని గుర్తు చేశారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభం



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 02): గ్రామీణ ప్రాంతల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు అన్నారు. శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ గ్రామంలో ఎన్ఆర్ఐజిఎస్ 5 లక్షల నిధుల ద్వారా సిసి రోడ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే ఎంతో కృషి చూపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సార శ్రీనివాస్, కృష్ణయ్య, పెంటయ్య, శ్యామ్ రావు, సోమలింగం, పులింగా చిన్న వెంకటేష్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# తాండూరులో నగ్నవీడియో వైరల్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

## డీఎస్పీకి పిర్యాదు చేసిన నేతలు



జిల్లా అధ్యక్షులు చంద్రప్ప

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 02): తాండూరు పట్టణానికి చెందిన అహమ్మద్ అనే ఆర్ ఎం పి డాక్టర్ తాను ఒక మహిళ తొ సెక్స్ లో పాల్గొన్న నగ్న వీడియో ను వైరల్ చేశారని దీంతో సభ్య సమాజం తలదించుకు నేలా చేశారని అందుకు గాను వెంటనే చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని పలువురు యువకులు శనివారం నాడు తాండూరు డీఎస్పీ బాలకృష్ణ రెడ్డినీ కలసి పిర్యాదు చేశారు. ఈ నగ్న వీడియో వైరల్ తొ ఎక్కడ చూసినా రచ్చ రచ్చ జరుగుతు ందని వారు పేర్కొన్నారు. వికారాబాద్ జిల్లా కుల నిర్మూలనా పోరాట సమిత అధ్యక్షుడు కొకట్ కు చెందిన ఏర్పుల చంద్రప్ప కుడా పిర్యాదు చేశారు. డాక్టర్ తాను వేసుకున్న ప్లాన్ లో భాగంగానే ఒక దళిత మహిళాతొ శృంగారంలో పాల్గొన్న వీడియోను వైరల్ చేశారని ఆయన అన్నారు. ఈ వీడియోతొ యువత పెడు దారిన పట్టే ప్రమాదం ఉందని అన్నారు. మానవ హక్కులకు భంగం కలిగిస్తూ భారత సంమస్కృతిని మంట కలిపారని ఆయన అన్నారు. ఇలాంటి కామ కీచక వారిపై చర్యలు లేకుంటే మరింత రెచ్చి పోయే అవకాశం ఉందని అన్నారు. పోలిస్‌లు ఏదో మాములు సెక్షన్స్ పెట్టీ చేతులు దులుపుకొకుండా గట్టి చర్యలూ తీసుకోవాలి అని చంద్రప్పా కోరారు.

# ఏపీ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జన్మదినోత్సవం సందర్భంగా నివాళులర్పించిన ఎస్పీ కోటిరెడ్డి



ఎస్పీ కార్యాలయంలో మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి02):ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా పని చేసిన దుద్దిల్ల శ్రీపాదరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో శ్రీపాదరావు చిత్రపటానికి జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి పోలీస్ అధికారులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి,వికారాబాద్ డీఎస్పీ సి.అంజయ్య,ఏఆర్ డీఎస్పీ వీరేష్, ఇన్స్పెక్టర్‌లు,ఆర్ఐలు, ఎస్ఐలు,డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడ్డ వారికి ఫలితం తప్పకుండా దక్కుతుంది

● డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి



ఉద్యోగం పొందిన యువకులను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 02):కష్టపడ్డ వారికి ఎప్పటికైనా ఫలితం తప్పకుండా దక్కుతుందని డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గురుకుల టీజీటీలో ఉద్యోగం పొందిన కుల్కచర్ల గ్రామానికి చెందిన యువకులకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పోటీ పరీక్షలలో ఉద్యోగం సంపాదించడం చాలా గొప్ప విషయమని ఉద్యోగం సంపాదించిన కటికే సురేష్ , శావుకు అశోక్ , చెవుల రాజులను అభినందించారు. గ్రామంలోని యువకులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు శ్రీధర్ రెడ్డి, స్థానిక ఎంపిటిసి సిహెచ్ ఆనందం, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూర్ వెంకటేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, చెవిటి వెంకటేష్, మ్యాజిక్ బస్సు నర్సింలు, గొల్ల ఆంజనేయులు, గాదె వెంకటేష్ పిట్ల నరేష్, భాను, మురళి,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పాంబండ రామలింగేశ్వరుని దర్శించుకున్న మారుతి కిరణ్ బూనేటి



రామలింగేశ్వరుని సన్నిధిలో మారుతి కిరణ్.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 02):కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు, పరిగి నియోజకవర్గ బిజెపి నాయకులు మారుతి కిరణ్ బూనేటి తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల శివారులో కొలువైన పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు మారుతి కిరణ్ బూనేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాదె మహిపాల్, కుల్కచర్ల మాజీ సర్పంచ్ జానకిరామ్, పూడూరు మండల అధ్యక్షులు జాజుల అనిల్, పరిగి మండల ప్రధాన కార్యదర్శి నరసింహ, పరిగి టౌన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, రవి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



మారుతి కిరణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ నాయకులు.

## దళిత మహిళ గూడును కూల్చివేత

**- అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీఎస్ కుమార్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 02) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బైరాగిగూడలో ఓ నిరుపేదలు అయిన దళిత మహిళ తన భర్త చనిపోయి తర్వాత కూలినాలి చేసుకొని రూపాయి రూపాయి కూడాబెట్టారు. తనకు కేటాయించిన స్థలంలో ఇంటిని నిర్మించుకున్నారు. స్థానికంగా ఉండే కొంత మంది ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేస్తున్నారని గండిపేట్ మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయగా శనివారం రెవెన్యూ అధికారులు ఆ ఇంటిని కూల్చివేశారు. దీంతో సదరు మహిళ గండిపేట్ తహశీల్దార్, పోలీసుస్టేషన్‌లో తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తనకు కేటాయించిన స్థలంలోనే నిర్మాణం చేపడుతుంటే కొంత మంది వాట్సాప్ గ్రూప్‌లలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్నామని పోస్ట్ చేయడం వల్ల, తన ఇంటిని కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేసింది. రెవెన్యూ అధికారులు తనలాంటి పేద మహిళలకు అండగా నిలిచి ఆదుకోవాలని విజ్ఞప్తి చేసింది. దళిత మహిళలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిఎస్ కుమార్ అండగా నిలిచారు. ఈ సందర్భంగా పీఎస్ కుమార్ మాట్లాడుతూ.. దళిత మహిళలు ప్రభుత్వ స్థలంలో ఇంటిని నిర్మించుకుంటే కూల్చివేయడం బాధకరమని తెలిపారు. దళిత ప్రజలకు తాము అండగా ఉంటామని వివరించారు.

## ధరణి దరఖాస్తుల పరిశీలన

**కేశంపేట తహసీల్దార్ ఆజం అలీ**



కేశంపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 2) : తెలంగాణ ప్రభుత్వం మొదటి దశలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు ధరణి పోర్టల్లోని వివిధ మాడ్యూళ్లను నియంత్రించే సర్క్యు లర్ను సవరించింది. చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ () జారీ చేసిన సర్క్యులర్ల ద్వారారాష్ట్ర అధికారిక భూ రికార్డుల నిర్వహణ పోర్టల్ అయిన ధరణి పోర్టల్ను ప్రారంభించిన తర్వాత రైతులు ఎదుర్కొంటున్న సమస్యల తీవ్రతను అర్థం చేసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం మొదటి దశను ప్రారంభించింది. అందులో భాగంగా కేశంపేట మండలం పరిధిలోని కొన్ని గ్రామాలలో శనివారం కేశంపేట్ తాసిల్దార్ ఆజాం అలీ గారి ఆదేశానుసారంగా అధికారులు గ్రామాలలో ధరణి పోర్టల్ సమస్యలను తెలుసుకోవడానికి భోదునం పల్లి, గ్రామంలో ధరణి దరఖాస్తుల గురించి విచారణ జరిపించారు .అలాగే చౌవులపల్లి గ్రామంలో ధరణి దరఖాస్తుల విచారణ డిప్యూటీ తహసిల్దార్ వారి బృఎందం ధరణి దరఖాస్తులను పరిశీలించారు. బైర్కాన్ పల్లి, లేమామిడి,లో ధరణి పోర్టల్ భూ సమస్యల పెండింగ్లో ఉన్న దరఖాస్తులను విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆజం అలి , ఉప తహసిల్దార్ మరియు రెవెన్యూ సిబ్బందితో పాల్గొన్నారు.

## రెండు నెలలు ట్రాఫిక్ మళ్లింపు...

మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 2)ః మణికొండ మున్సిపల్‌లోని ట్రాఫిక్ మళ్లింపులను ప్రతి ఒక్కరు గమనించాలని మణికొండ మున్సిపల్ కమిషనర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుప్పాలగూడా పెట్రోల్ బంక్ నుండి అంజలి గార్డెన్స్ మీదుగా మణికొండ ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్ వరకు ఎస్ డబ్లుడి పైప్ లైన్ నిర్మాణ పనులు చేపట్టనుండడంతో ఆయా ప్రాంతాలలో ట్రాఫిక్ మళ్లింపు రెండు నెలలు కొనసాగుతుందని అన్నారు. నార్సింగ్ నుండి వచ్చి లాంకో హిల్స్ వేళ్లే వారు బిఆర్‌సి అపార్ట్‌మెంట్ గల్లి నుండి కొత్త రోడ్ మీదుగా లాంకో హిల్స్ వెళ్లాలని, అదే విధంగా గొల్కొండ నుండి వచ్చే వారు ఆంధ్రా బ్యాంక్ మీదుగా మర్రిచెట్టు రోడ్‌లో వెళ్లాలని తెలిపారు.

## యాచారంలో నేటి నుండి పోలియో చుక్కలు ప్రారంభం

**-పోలియో చుక్కలపై తల్లిదండ్రులకు అవగాహన**

**-విద్యార్థులతో భారీ ర్యాలీ - డాక్టర్ రాజలక్ష్మి**



యాచారం మేజర్ న్యూస్ ( మార్చి 02): యాచారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో పోలియో చుక్కలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం అనంతరం.. ప్రభుత్వ ఆసుపత్రి నుండి బస్టాండ్ వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 3 నుండి 5 వరకు పోలియో చుక్కలు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో. అంగన్వాడి కేంద్రంలో. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో. ప్రభుత్వ పాఠశాలలో సెంటర్లుగా ఎంపిక చేసామన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని ఆమె పిలుపునిచ్చారు. ఆశా వర్కర్లు. అంగన్వాడి టీచర్స్ పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పోలియో చుక్కలు వేయించడం బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు. స్టాఫ్ నర్స్. ఆశ వర్కర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్



కేశంపేట్ మేజర్ న్యూస్ ( మార్చ్ 2): తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షలు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు సాఫీగా జరగాలని ఉద్దేశంతో శనివారం మండల పరిధిలోని కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు పరీక్షలు రాస్తుండగా కేశంపేట్ మండల్ తాసిల్దార్ ఆజం అలీ తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థి విద్యార్థినీలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు కు హాజరై పరీక్షలు సాఫీగా జరుగుతున్నావని ఎలాంటి కాపీ జరగకుండా చర్యలు తీసుకున్నట్లు విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కేశంపేట్ తాసిల్దార్ ఆజం అలీ తెలిపారు.

## వ్యక్తిపై హత్యాయత్నం - ఒకరు అరెస్టు ఇద్దరు పరారు



కందుకూర్, మేజర్‌న్యూస్ (మార్చి 02): వ్యక్తిపై హత్యాయత్నం ఘటనలో ఒకరు అరెస్టు కాగా ఇద్దరు పరారీలో ఉన్నట్లు సిఐ మక్బుల్ జానీ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన ఏడేళ్ల భాస్కర్ రెడ్డి గత కొంతకాలంగా ఫామ్ ల్యాండ్ లో వ్యవసాయం చేస్తున్నాడు. పహాడీ షరీఫ్ కు చెందిన వికేష్ యాదవ్ అలియాస్ (విక్కీ) కొత్తూరు గ్రామం నుండి హైదరాబాదుకి పాలు తీసుకు వెళ్తాడు. భాస్కర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో మహిళతో సహజీవనం చేస్తున్నాడు. మహిళకు వికేష్ యాదవ్ ఫోన్ చేసి వేధిస్తున్నాడని భాస్కర్ రెడ్డి హెచ్చరించాడు. దీనితో కక్షపెంచుకున్న వికేష్ యాదవ్ తనకు అపాయం ఉన్నదని భావించి తన స్నేహితులు అయినా జగదీష్ మరికొంతమందితో గురువారం రాత్రి భాస్కర్ రెడ్డి ఇంటిపై దాడి చేసి హత్యాయత్నం చేశారు. ఇట్టి ఘటనలో భాస్కర్ రెడ్డికి తీవ్ర గాయమై రక్తస్రావం అయింది. వారి నుంచి తప్పించుకొని 100కు డయల్ చేయగా పోలీసులు భాస్కర్ రెడ్డిని కాపాడారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## మహాశివుడి దయ వల్ల వేసవిలో తాగునీటి ఎద్దడి రావొద్దు

**శివస్వాముల పడిపూజలో పాల్గొన్న కేఎల్ఆర్**



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి2):తుక్కుగూడ మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం శివ స్వాముల పడిపూజ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. శంభోశంకరుడి ఆశీస్సులు తీసుకున్న కేఎల్ఆర్ శ్రీశైలం మల్లన్న దర్శనం ఫలవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ... మహేశ్వరం నియోజకవర్గంలో వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా భగవంతుడి కృప ఉండాలని కోరుకున్నారు. చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. వారికి బహుమతులు ప్రదానం చేశారు కిచ్చెన్న. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, కృష్ణా నాయక్, సత్యనారాయణ సహా శివస్వాములు పాల్గొన్నారు.

## చంద్రాయనపల్లి తాండ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 2 )ఆమనగల్లు మున్సిపాలిటీ లోని విఠాయిపల్లి, చంద్రాయన పల్లి తండా అభివృఎద్ధికి కృఎషి చేయాలని ఆయా తాండాల ప్రజలు ఆమనగల్లు మాజీ ఎంపీటీసీ గుర్రం కేశవులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే వారితో గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృఎద్ధి కార్యక్రమాల గురించి చర్చించి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మాజీ ఎంపిటిసి గుర్రం కేశవులు, రాగ్య నాయక్, శ్రీధర్ నాయక్, హర్య, గోపాల్ నాయక్, తిరుమల్లేష్, గోపి, రవి, మల్లేష్ నాయక్, గోపాల్ పాల్గొన్నారు.

## ఈనెల4 నుంచి 26 వరకు గాలికుంటు టీకాల నివారణ కార్యక్రమం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 2 )ఆమనగల్లు మండలంలో ఈ నెల 4 నుంచి 26 వరకు గాలికుంటు నివారణ టీకాలు రైతులువిధిగా ఆవులు గేదెలకు వేయించాలని ఆమనగల్లు పశువైద్యాధికారి విజయ్ కుమార్ తెలిపారు. గ్రామాల వారీగా వివరాలను వివరించారు. ఈనెల 4న ఆమనగల్లు 5 మంగలపల్లి 6 చింతలపల్లి, 7 విఠాయిపల్లి, 9న కోనాపూర్ 11న రాంనుంతల, 12న ముర్తుజపల్లి 13న జంగారెడ్డి పల్లి 14న మాలేపల్లి 15న సింగంపల్లి 16న పోలేపల్లి 18న ఆకుతోటపల్లి 19న శెట్టి పెల్లి 20న సీతారాం నగర్ తండా 21న మేడిగడ్డ తాండ, 22న శంకర్ కొండ తండా 23న కొత్త కుంట తండా 26న మిగిలిన గ్రామాలలో గాలికుంటు టీకాలు వేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు.

# తెలంగాణ ఉద్యమకారుడు మహేందర్ రెడ్డి వర్ధంతి

- నివాళులు అర్పించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య
- తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్



నవాబ్‌పేట్, మేజర్‌న్యూస్ (మార్చి 02): నవాబ్‌పేట్ మండలం తిమ్మారెడ్డిపల్లి గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమకారుడు అమరుడు కీర్తిశేషులు దవల్గారి మహేందర్ రెడ్డి 8వ వర్ధంతి కార్యక్రమం నర్వహించారు. పూలమాలలు వేసి నివాళులర్పించిన చేవెళ్ల శాసన సభ్యులు కాలే యాదయ్య, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన దవల్గారి మహేందర్ రెడ్డి ఉద్యమ పోరాటం స్ఫూర్తిదాయకమని ఎన్నో కేసులో జైలు శిక్షలను అనుభవించి తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా పోరాడిన మహేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత లేకపోవడం చాలా బాధాకరమని తెలిపారు. గత ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఉద్యమ అమరుడు మహేందర్ రెడ్డి కుటుంబానికి అందజేశారు.

ఈ ప్రభుత్వంలో ప్రకటించిన ప్రకారం 250 గజాల స్థలము మరియు వారి కుటుంబనికి పింఛన్ ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగిరెడ్డి గారు, బిజెపి జిల్లా కార్యదర్శి బుత్స శ్రీకాంత్ గారు, కౌన్సిలర్ కిరణ్ పటేల్ గారు, సురేష్ గౌడ్ , మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి గారు, నాయకులు కర్ణం కిషోర్ ,కేదార్నాథ్ ,ప్రభాకర్ రెడ్డి ,శాంతి కుమార్, రఘుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,మహేందర్ రెడ్డి ,సుదర్శన్ రెడ్డి ,ధర్మయ్య, సతి రెడ్డి ,లక్ష్మణ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుంది

### పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్
### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 02): నాయి బ్రాహ్మణులకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి అన్నారు. ఈ మేరకు శనివారం పీర్జాదిగూడ నగర నాయీబ్రాహ్మణ సేవా సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా సభ్యుల ను శాలువాలతో సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భం గా అయన మాట్లాడుతూ ప్రజా పాలనలో కుల సంఘాలకు, నిరుపేదలకు తోడ్పాటు ను అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతు న్నారని అన్నారు. అంతేకాకుండా ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని నాయి బ్రాహ్మణ సంఘానికి అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో నూతన నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు మాచర్ల హరీష్,ఉపాధ్యక్షు డు శ్రీరాముల నరేష్,ప్రదనకార్యదర్శి సింగిరాల వెంకటేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ వేయీ కళ్ల రాజు,శ్రీరాముల నాగభూషణం, కోశాధికారి పగిడిపాల స్వామి,గౌరవ అధ్యక్షులు నాలపోగుల నర్సింహ, దశరద్ కోమరవెల్లి,సంఘం పెద్దలు మాచర్ల రవి, ఆర్గనైజ ర్స్ తాడూర్ రవీందర్, సతీష్ శనగపూల, వేములశ్రీనివాస్, సలహదారులు శ్రీనివాస్ జంపాల, కొత్వాల రవీందర్,సింగిరాల తదితరులు పాల్గొన్నారు.



నాయి బ్రాహ్మణ సంఘం సభ్యులను సన్మానిస్తున్న తుంగతుర్తి రవి

# వైభవంగా బోడుప్పల్ శ్రీకృష్ణ దేవాలయం పుష్కర మహోత్సవాలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి, కొత్త చందర్ గౌడ్



శ్రీకృష్ణ దేవాలయం పుష్కర మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్లు

మేడిపల్లి మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 02):
బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ దేవాలయ ంలో పుష్కర మహోత్సవాలను అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమా నికి బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి,3వ డివిజన్ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దైవ దర్శనాల నాలతో మానిసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు హాజరైన అతిథులను సత్కరించి తీర్థ ప్రసాదాలను అందిం చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగం సాధించడం గర్వించదగ్గ విషయం

- జిల్లా రైస్ మిల్లుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోలుసాని శ్రీధర్ రెడ్డి



ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువకులను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కుల్కచర్ల మేజర్ న్యూస్ (మార్చి 02): ప్రభుత్వ ఉద్యోగం సాధించి కన్నవారి కలలను సహకారం చేయడం గొప్ప విషయమని జిల్లా రైస్ మిల్లుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోలుసాని శ్రీధర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన కటికె సురేష్,చావుకు అశోక్, చెవుల రాజులు టీజీటీలో ఉద్యోగంపొందిన్నారు. వారందరినీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోలుసాని భీంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లుల అసోసియే షన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, ఎంపిటిసి ఆనందం, రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మోత్కూార్ వెంకటేష్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఆంజనేయులు, చెవిటి వెంకటేష్, మ్యాజిక్ బస్సు నర్సింలు,గొల్ల ఆంజనేయులు, గాదె వెంకటేష్, పిట్లనరేష్,భాను,మురళి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత సిగరెట్లు, కాలం చెల్లిన వస్తువులను విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 02): నిషేదిత సిగరెట్లను(ప్యారిస్) కాలం చెల్లిన తిరుమల కొబ్బరి నూనెను కుల్కచర్ల మండల కేంద్రంలోని కిరాణాషాపులో విక్రయిస్తున్నారనే సమాచారంతో కుల్కచర్ల పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు ఉమ్మడిగా దాడులు నిర్వహించి కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.





# కొనసాగుతున్న ధరణి స్పెషల్ డ్రైవ్

- జుంటుపల్లి గ్రామంలో డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మణ్



యాలాల్, మేజర్ న్యూస్ (మార్చి 02): మండల పరిధిలో శనివారం జుంటుపల్లి, యాలాల గ్రామలలో ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం రైతులు స్వదినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా యాలాల తహసీల్దార్ మునిరోద్దీన్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన సదస్సును రైతులు స్వదినియోగం చేసుకోవాలి అన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం వారం రోజులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధరణి సదస్సులు రైతులందరూ స్వదినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాలాల మండలం పలు గ్రామాలలో నాలుగు బృందాలుగా ధరణి దరఖాస్తులపై విచారణ చేశారు, యాలాలలో తహసీల్దార్ మునిరోద్దీన్, జుంటుపల్లి గ్రామంలో డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మణ్, ఆర్ఐ నారాయణ రెడ్డి తదితర గ్రామలలో వివిధ ప్రత్యేక అధికారులు,సునీల్ కుమార్, ఉదయ్ కుమార్, జుంటుపల్లి మాజీ ఉప సర్పంచ్ శేఖర్,గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

### తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో
# చేతివృత్తుల వారికి రుణాలు అందజేత



కుండలను తయ్యారు చేసే విధానంను పరిశీలిస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 02): తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గడిసింగాపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కిష్టాపూర్ గ్రామంలో చేతివృత్తులు చేసుకునే వారికి కుమ్మరి, గోల్డ్ స్మిత్ మొదలగు వారికి రుణాలు అందజేయడం జరిగింది. పరిగి హబ్ వివిధ శాఖల నుండి 10 మంది చేతివృత్తుల వారికి రుణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్– 2 నుండి దుర్గం వెంకటస్వామి, బ్యాంకు మేనేజర్రమేష్,లవ కుమార్,గోపి,రవి,సతీష్, మదర్ వలి, కిష్టాపూర్ ఎంపీటీసీ నరసింహ చారి,తదితరులు పాల్గొన్నారు.

# పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణకు సన్మానం



పోలెపల్లి ఎలమ్మ దేవతను దర్శించుకుంటున్న పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ తదితరులు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (మార్చి 2): పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణను పోలెపల్లి ఎల్లమ్మ ఆలయ చైర్మన్ ఏదుల జయరాములు సన్మానించారు. మినీ మేడారంగా పిలవబడే పోలెపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాల్లో భాగంగా శనివారం రథోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. శనివారం పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణను ఆలయ కమిటీ చైర్మన్ ఏదుల జయరాములు, ఈవో రాజేందర్‌రెడ్డిలు ఆహ్వానించి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, సీనియర్ నాయకులు రాజేశ్‌రెడ్డి, కిష్టప్ప, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మంజూరై పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

• టెలికాన్ఫరెన్సులో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మార్చి02)ఃజిల్లాలో ఇప్పటికే మంజురై వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు.శనివారం ఉదయం ఆయన టెలి కాన్ఫరెన్సు ద్వారా ప్రతి గ్రామ పంచాయతి బిల్డింగ్స్, స్కూల్స్ కాంపౌండ్ వాల్స్, కిచెన్ షేడ్స్ నిర్మాణ పనులు ఏవైతే ముందే ప్రారంభించి పూర్తి కాని పనులను సత్వరమే పూర్తి చేసి ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలని అన్నారు.సి సి రోడ్ల నిర్మాణ పనులను ప్రతి రోజు టార్గెట్ పెట్టుకొని నాణ్యత తో పూర్తి చేసి పురోగతిలోకి తీసుకురావాలని తెలిపారు.జిల్లాలో మంజూరు అయిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి ఎఫ్‌టిఓ జనరేట్ చేసి పూర్తిచేయాలని అన్నారు.జిల్లాలో సిసి రోడ్లకు మంజూరైన నిధులతో అంచనాలను రూపొందించుకుంటూ సిసి రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయలని అన్నారు.సంబంధిత కాంట్రాక్టర్లతో మాట్లాడి లేబర్‌ను సమీకరించి పనులు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఆయన మండలాల వారిగా సి సి రోడ్ల నిర్మాణ పనుల పురోగతికి సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ టెలి కాన్ఫరెన్సులో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు,డి ఇ లు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తుర్కయంజాలు మున్సిపాలిటీలో అవిశ్వాసం అవసరం లేదు, అభివృాద్ధికే ప్రాధాన్యం

ముస్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాం రెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 2) :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని తుర్కయంజాల్ మున్సిపాలిటిలో గత నెలరోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. పురపాలిక వైస్ చైర్ పర్సన్‌పై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోనుంది. అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో ఈనెల 5న జరగనున్న ప్రత్యేక సమావేశానికి కాంగ్రెస్ కౌన్సిలర్లందరూ గౌర్హాజరుకానున్నట్లు చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి ప్రకటించారు.శనివారం తొర్రూర్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లతో కలిసి చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి మాట్లాడారు. మంగళవారం జరిగే సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు తమ కౌన్సిలర్లు ఎవరూ హాజరుకాబోరని అధిష్టానం ఆదేశాలకు కట్టుబడి ఉన్నామని ప్రకటించారు.అవిశ్వాసం కంటే మున్సిపల్ అభివృాద్ధికే తాము ప్రాధాన్యమిస్తున్నామని, తామంతా సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, స్థానిక ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో తుర్కయంజాల్ మున్సిపాలిటికి అధిక నిదులు వచ్చేలా కృాఎషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీలో మనస్పర్థలు లేవని, అందరం కలిసిమెలిసి కుటుంబసభ్యుల వలే ముందుకు వెళ్తామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి అండదండలతో ప్రత్యేక నిధులు తీసుకొచ్చి మున్సిపాలిటీని బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోనే తుర్కయంజాలు మున్సిపాలిటీ నీ ఆదర్శవంతమైన మున్సిపాలిటీ గా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితా ధన్‌రాజ్ గౌడ్, ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, టి,పీపీపీ సభ్యులు కొత్తకుర్మ శివకుమార్, పీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిలర్లు కంబాలపల్లి ధన్‌రాజ్, బండారి బాలరాజు, నారని కవితా శేఖర్ గౌడ్, నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, మేతరి దర్శన్, గుండా ధన్‌రాజ్, బొక్క వంశీధర్‌రెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, మహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మాయిపల్లి సివిల్ తగదాను కలెక్టర్, రెవెన్యూ అధికారుల దృష్టికి పరిష్కరిస్తాం

• జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



ఎస్పీ కోటిరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి02)ః
వికారాబాద్ జిల్లా దోమ మండలం తిమ్మాయిపల్లి గ్రామ భూ సివిల్ తగదను జిల్లా కలెక్టర్,రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారిస్తామని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి తెలిపారు.వికారాబాద్ జిల్లా పరిగి దోమ మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామ శివారులోని సర్వే నెం. 50/ఎ/1 గల దానిలో మొత్తం ఎ. 1.09 గుంటల భూమికి సంబందించిన విషయం పైన దోమ మండల నివాసి సయ్యద్ అయ్యూబ్ మరియు పలు ప్రజా సంఘాల నాయకులతో కలసి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డిని కలసి ఇట్టి విషయం పైన జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు.ఇట్టి విషయం పైన ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ.... ఇట్టి విషయం సివిల్ కి సంబంధించిన విషయం కావు న జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకోని వెళ్లి పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు.ఇట్టి విషయం పైన ఎవరైనా పోలీస్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తే వారిపైన కూడా విచారణ జరిపి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా మాజీ స్పీకర్ శ్రీపాద రావు జయంతి

నివాళులు అర్పించిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 02)ః ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహించారు. శనివారం రోజుశ్రీపాద రావు జయంతి ని పురస్కరించుకొని, జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి, వారి చిత్రపటానికి పూలమాల వేసి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు .అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ వారు నిర్వహించిన సైక్లింగ్ పోటీలలో విజేతలైన వారికి అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా పరిషత్ సిఇఓ దిలీప్ కుమార్, పిడి డిఆర్డిఎ సాంబశివరావు,యువజన, క్రీడల అధికారి బలరామ రావు తదితరులు పాల్గొన్నారు.



# మాజీ స్పీకర్ జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే



మాజీ స్పీకర్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 02): దివంగత మాజీ స్పీకర్ జయంతి వేడుకల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. అసెంబ్లీ ఆవరణలో నిర్వహించిన మాజీ స్పీకర్ శ్రీపాదరావు చిత్రపటానికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి శ్రీనివాసచార్యులు, చీప్ విఫ్ బీర్ల ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోయిన స్మార్ట్ ఫోన్లను రికవరీ చేసిన పోలీసులు



ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మార్చి 02): పోయిన స్మార్ట్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. ఈ మేరకు శనివారం ఏసీపీ కేపీవీ రాజు తెలిపిన వివరాల ప్రకారం పోగొట్టుకున్న మొబైల్ బాధితులు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సెల్ఫోన్లను ఐఈఎంఐలను, సిఈఐఆర్ అప్లికేషన్ లో ఏంట్రీ చేసి ధర్యాప్తు చేయగా 18 మంది విలువైన స్మార్ట్ ఫోన్లు రికవరీ చేసి పొగొట్టుకున్న సెల్ఫోన్ల విలువ సమారు రూ. 4,50,000 వేల ఫోన్లను బాధితులకు అందజేశారు. సెన్ఫోన్లను రికవరీ చేసిన ఇబ్రహీంపట్నం క్రైం సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, కానిస్టేబుల్ నగేష్, కోటేశ్వరావు, బాబురావు, శ్రీలతా, కవితలకు ఏసీపీ అభినందనలు తెలిపారు. సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితులు వెంటనే తమ ఈఎంఐ నెంబర్ తో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఏసీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ బి.సత్యనారయణ, ఎస్ఐలు వి.మారయ్య, మైబెల్లి, పి.నాగరాజు, పి.కృాఎష్ణారెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నెల రోజుల పాటు పోలీసు యాక్ట్ అమలు

జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మార్చి02)ః జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని మార్చి 31 వ తేదీ వరకు నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి తెలిపారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ ుటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఆయన తెలిపారు. శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కలిగే ఏం విధమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదని తెలిపారు.జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించాలని కోరారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# 8 నుంచి టిఎస్‌పిఎస్ గ్రూప్–1 ఉచిత కోచింగ్

టీఎస్ బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి02)ఃమార్చి 8 నుండి టీఎస్‌పీఎస్ గ్రూప్–1 ఉచిత కోచింగ్ నిర్వహించనున్నట్లు టీఎస్ బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉచిత కోచింగ్ ను టీఎస్ బీసీ స్టడీ సర్కిల్, రోడ్ నెంబర్ 8, లక్ష్మీ నగర్ కాలనీ, సైదాబాద్, హైదరాబాదు నందు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. అర్హులైన ఆసక్తి గల అభ్యర్థులు మార్చ్ 3 నుండి 7వ తేదీ వరకు నేరుగా పై చిరునామాలో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షల లోపు ఉండాలని పేర్కొన్నారు. గ్రాడ్యుయేషన్ పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా, రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. మరిన్ని వివరాలకు 040-24071178 , 040-27077929 నంబర్లలో సంప్రదించాల్సిందిగా ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# మృతుడి కుటుంబానికి పిఏసిఎస్ డైరెక్టర్ చేయూత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 02): మాడ్గుల మండలం పల్గుతాండ గ్రామపంచాయతి పరిధిలోని పడమటితాండకు చెందిన జరావత్ కిష్ట్యా గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ ఈనెల 1న మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న ఆర్కపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ కల్లు రాజవర్ధన్‌రెడ్డి శనివారం కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె పవన్‌కుమార్‌రెడ్డి, పల్గుతాండ మాజీ సర్పంచ్ మేరావత్ వసురాంనాయక్, స్థానికులతో కలిసి మృతుడి కుటుంబీకులను పరామర్శించి 50కిలోల బియ్యం అందజేశారు. అదే విధంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, తలకొండపల్లి జడ్‌పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబీకులకు 3వేల రూపాయల ఆర్థిక సహాయం సమకూర్చగా ఇట్టి ఆర్థిక సహాయాన్ని రాజవర్ధన్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, వసురాంనాయక్‌లు మృతుడి కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శర్మ, లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 16న జాతీయ లోక్ అదాలత్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 2 )ఈనెల 16వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమనగల్ ఎస్సై బలరాం నాయక్ తెలిపారు. శనివారం ఆమనగల్ కోర్టులో నిర్వహించిన పోలీస్ కోఆర్డినేషన్ సమావేశంలో, కక్షిదారులు రాజీద్వార తమ కేసులను పరిష్కరించుకోవాలని రాజీమార్గమే రాజ మార్గమని ఆమనగల్లు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కాట స్వరూప తెలిపారు. బాధితులు పెద్ద సంఖ్యలో లోక్ అదాలత్ కు హాజరై సమస్యలను రాజీమార్గంలో పరిష్కరించుకొని పోలీస్ కేసుల నుండి విముక్తి పొందాలని తెలిపారు. కావున కక్షిదారులు రాజీకొరకు లోకదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఆమనగల్లు ఏపీపీ కార్తీక్, ఎస్సై లు కే. బలరాం, కడ్తాల్ సీఐ శివ ప్రసాద్, మాడుగుల సీఐ ఎస్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎక్సైజ్ సీఐ బద్యా నాయక్, తలకొండపల్లి ఎస్సై ఏ. శ్రీకాంత్ కోర్ట్ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రవీందర్, గణేష్, ఉమామహేశ్వరరావు, కోర్ట్ కానిస్టేబుల్స్, పాల్గొన్నారు.

# అంగవైకల్య నిర్మూలనకు పల్స్‌పోలీయోను విజయవంతం చేయాలి

## - ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 02): అంగవైకల్య నిర్మూళనకు ఈనెల3న నిర్వహించే పల్స్‌పోలీయో కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ, ఆశాకార్యకర్తలతో పాటు విద్యావంతులు, యువజన సంఘాలంతా కృషిచేయాలని మాడ్గుల మండలం ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటి కార్యదర్శి ఏర్పుల జంగయ్య కోరారు. అప్పుడే పుట్టిన శిశువు నుండి మొదలు 5యేండ్లలోపు వయసు కలిగిన చిన్నారులందరికి తల్లిదండ్రులంతా రెండేసి పోలీయో చుక్కలు వేయించి వైకల్య మహమ్మారిని అరికట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు శనివారం ఏర్పుల జంగయ్య మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఈనెల 3న మండలంలోని అన్ని గ్రామాలతో పాటు ఆర్కపల్లి బస్‌షెల్టర్ వద్ద ఉదయం 7-30 గంటల నుండి సాయంత్రం వరకు వైద్యసిబ్బంది, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పోలియోచుక్కల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా విద్యావంతులు, యువజన సంఘాలు ప్రజలకు అవగాహన కల్పించాలని ఏర్పుల కోరారు.

# ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : రాజేంద్రనగర్ నియోజక వర్గం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని ఉమామహేశ్వర్ దేవాలయం వార్షికోత్సవంలో మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపణ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ నిత్యం దైవ సేవలో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. దేవుని మనస్ఫూర్తిగా నమ్మిన వారికి ఎటువంటి అపదలు రాకుండా ఆ భగవంతుడే కాపాడుతాడు అన్నారు. కొద్దిరోజుల క్రితమే ప్రధాని మోడి చేతుల మీదుగా అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ ఎంతో ఘనంగా నిర్వహించు కున్న విషయం తెలిసిందే, అలాగే ఈ రోజు ఈ దేవాలయం లో హనుమంతుడి విగ్రహ ఆవిష్కరణ జరుపుకోవడం నాకు ఎంతో సంతోషంగా ఉన్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ నాగరాజు, భారతీయ జనతా పార్టీ, మున్సిపల్ ప్రెసిడెంట్ మహేష్, సీనియర్ నాయకుడు మల్లా రెడ్డి, రాష్ట్ర కమిటీ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, పలువురు పాల్గొన్నారు.

# వృత్తి విద్యలో ఎస్సీ అభ్యర్థులకు శిక్షణ - జాబ్ నియామకాలు పత్రాల పంపిణీ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 02): మేడ్చల్ జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ఆద్వర్యంలో, ఎస్సీ నిరుద్యోగ అభ్యర్థులకు వృత్తి విద్యా శిక్షణ ఇచ్చారు. స్పార్క్ అనే సంస్థ అభ్యర్థులకు ఈ శిక్షణ ఇచ్చింది. ఇందులో మొత్తం 105 మంది అభ్యర్థులు శిక్షణ పొందారు. అందులో 82 మంది అభ్యర్థులకు వివిధ కంపెనీలలో నియామక పత్రాలను అందించారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి. ఆనంద్ కుమార్ జాబ్ నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల



కార్పొరేషన్ మేడ్చల్ జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డి.బాలాజీ నాయక్, స్పార్క్ చైర్మన్ బి. చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని హైస్కూల్లో ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శన

కూకట్ పల్లి మేజర్ న్యూస్, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలుకి తీయడానికి విజ్ఞాన ప్రదర్శనలు దోహద పడతాయని కూకట్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం కంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు.

పాపిరెడ్డి నగర్ లోని రాజధాని హై స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ గుప్తా ఆహ్వానం మేరకు నేషనల్ మెగా ఆర్ట్ అండ్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సహించడం వలన పిల్లలు ఎంతో చురుకుగా ఉండడమే కాకుండా భవిష్యత్తులో వారికంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుంటారు అని అన్నారు. అనంతరం రాజధాని హై స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ గుప్తా శ్రీధర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మాయ నరసయ్యలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలేనిది సృష్టిలో జీవితం లేదు



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 02): మహిళలేనిది సృష్టిలో జీవితం సమాజ అభివృద్ధి లేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి అన్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శనివారం గాయత్రీ నగర్ లో శ్రీ కన్వెన్షన్ హాల్లో ఫస్ట్ స్టెప్ క్యాండిస్కూల్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొనే ఆమె మాట్లాడారు.... మహిళకు సమాజంలో సరియైన గౌరవం ఇస్తే సమాజం అభ్యున్నతిలో ప్రగతి పదంలో పురోగమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్ణ గంటి అర్జున్, ప్లే స్కూల్ సిబ్బంది అనూజ, వినయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ అనిల్‌కు సన్మానం నేడు..

ముషీరాబాద్,మేజర్‌న్యూస్: నూతనంగా రాజ్యసభకు ఎంపికైన ఎం.అనిల్‌కుమార్ యాదవ్‌కు ముషీరాబాద్ నియోకవర్గం కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నేడు ఆదివారం మార్చి 3న సా.5గం.లకు కాశిష్ ఫంక్షన్‌హాల్లో ఆత్మీయ సన్మాన సభ నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ నేతలు అజయ్‌రెడ్డి, అరుణ్‌యాదవ్, శ్రీకాంత్, ఎం.స్వరూప, ఎంగంగుప్త, ఎం.అనసూయ,పగడాల కృష్ణవేణ, భారతి,జేమ్స్‌జాన్,పి.భాస్కర్,మాజీ కార్పొరేటర్ కల్పనాయాదవ్, డా.అన్సార్‌ఖాన్, తిర్మల్‌రావు, విజయ్‌యాదవ్, మాజీకార్పొరేటర్ వాజిద్‌హుస్సేన్,వీ.ఆనంద్ ముదిరాజ్, మేడిసురేశ్, లక్ష్మిసోమాని, బంగారు మహేశ్,వీడిక్రిష్ణ కేఆర్‌కే ప్రసాద్,పి. శాంతికుమార్, గుర్రంశంకర్,చిరుకలి శంకర్.టి.ప్రఫుల్లారాంరెడ్డి ,డీఎస్ హెన్రీ బ్రూసీ తదితరులు ఈమేరకు ఓ ప్రకటనలో తెలిపారు.

## షాద్‌నగర్‌లో పల్స్‌పోలియో ర్యాలీ



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 02): షాద్‌నగర్ పట్టణంలో పల్స్‌పోలియో ర్యాలీని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి పల్స్ పోలియో ర్యాలీని నిర్వహించి మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఆదివారం పల్స్‌పోలియో కార్యక్రమం ఉంటుందని, పుట్టిన బిడ్డ నుంచి 5ఏళ్లలోపు చిన్నారులకు అందికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు. నియోజకవర్గంలో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు చుక్కల పంపిణీ ఉంటుందని, తల్లిదండ్రులు విధిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యూకేటర్ జె.శ్రీనివాసులు, ఏఎన్‌ఎం స్వప్న, గౌస్‌ఖాన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## విజయ సంకల్ప యాత్ర విజయవంతం

### – బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 02) : బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన విజయ సంకల్ప యాత్ర విజయవంతం కావడం సంతోషంగా ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఫిబ్రవరి 20న కృష్ణానదివద్ద కేంద్ర మంత్రి గంగపురం కిషన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్రను ప్రారంభించారని, గత 11రోజులుగా చేపట్టిన యాత్ర దిగ్విజయంగా సాగిందన్నారు. 3పార్లమెంట్‌లు 21 నియోజకవర్గాలు 46మండలాలు 100 గ్రామాల మీదుగా 1200కిలోమీటర్ల మేర యాత్ర సాగిందన్నారు. మేధావులు, నిరుద్యోగులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని, అందరు మోడీ ప్రభుత్వం వైపు ఉనానరని, రాబోయే రోజుల్లో మరోమారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు.

## ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది : డీసీసీబీ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 2) :ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. శనివారం తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రాంనగర్ కాలనీలోని అయ్యప్ప దేవస్థానం పునర్నిర్మాన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. అయ్యప్ప దేవాలయాన్ని తుర్కయంజాల్ ప్రాంతంలో నిర్మించడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ గౌడ సంఘం అధ్యక్షులు మారగోని వెంకటేష్ గౌడ్, ఉప అధ్యక్షులు రాజు గౌడ్, నరేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డోకురి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 02) :మండల పరిదిలోని సంఘాయిపల్లి గ్రామ సమీపంలోని ఫాంహౌస్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జన్మదిన కార్యక్రమానికి కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై డోకూరి ప్రభాకర్‌రెడ్డిని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షులు తెలియజేశారు. అంతకుముందు వెల్‌జాల్ గ్రామ కూడలిలో, దేవుని పడకల్ బస్టాండ్ వద్ద, మండల కేంద్రం సమీపంలోని ఎక్స్ రోడ్ వద్ద అభిమానులమధ్య డోకూరి ప్రభాకర్‌రెడ్డి కేక్ కట్ చేయగా, అభిమానులు భాణాసంచా పేలుస్తు ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోన్నారు. దొంగరోడ్డు చౌరస్తా నుండి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రానికి ర్యాలీగా వెళ్ళి మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అభిమానులు, కాంగ్రెస్ నాయకులు, ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి ప్రజలకు పంచి పెట్టారు. అనంతరం అభిమానులతో కలిసి మండల కేంద్రం నుండి సంఘాయిపల్లి ఫాంహౌస్ వరకు భారీ ర్యాలీతో చేరుకొన్న ప్రభాకర్‌రెడ్డి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి శాలువాతో సన్మానించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల మాజీ సర్పంచులు, డిప్యూటీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, వైస్ ఎంపిపి, మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎన్‌ఎస్‌యూఐ, కిసాన్ సెల్, డీసీసీ కార్యదర్శులు, రంగ రెడ్డి జిల్లా నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల సోషల్ మీడియా, ఎస్సీ సెల్, వివిధ అనుబంధ సంఘల నాయకులు, పాత్రికేయూలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, కాంగ్రెస్ మహిళా సంఘాల అధ్యాక్షులు, తదితరులు పాల్గోన్నారు.

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి : అందెల శ్రీరాములు యాదవ్

### తుక్కుగూడాలో మధుర హొటల్ ప్రారంభించిన అందెల





మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి 2): నాణ్యత పరిశుభ్రతతో అవసరమైన భద్రత ప్రమాణాలకు అనుగుణంగా సేవలదించాలని మహేశ్వరం నియోజకరవర్గం బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీ ఈసిటీ దగ్గర మధుర గ్రాండ్ మండి హోటల్‌ను యాజమాని శ్రీనివాస్‌యాదవ్ కుటుంబ సభ్యులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ...హోటల్‌కు వచ్చే వినియోగదారులకు అన్ని విధాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని అన్నారు . ఈ కార్యక్రమంలో ఛైర్మన్ మధుమోహన్, కౌన్సిలర్లు బోద యాదగిరిరెడ్డి,బాకీ విలాస్, రాజమోని రాజు, నాయకులు రచ్చలక్ష్మణ్, సుధాకర్,శ్రీనివాస్ నాయక్,శివయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలతో అమాయకులు బలి

**- అక్రమ నిర్మాణం దగ్గర సంపులో పడి ముక్కుపచలారని పసికందు మృతి - మొన్న ఫైర్వాక్స్ లో అక్రమ నిర్మాణం కూలీ పలువురు మృతి - నిన్న కనకమామిడిలో అక్రమ నిర్మాణం పై నుండి పడి ఒక్కరు మృతి - ఈరోజు అప్పారెడ్డి గూడ సమీపంలో అక్రమ నిర్మాణ పనులు జరుగుతుండగా సంపులో సంపులో పసికందు పడి మృతి - బాధ్యత లేని నిర్మాణాలు భద్రత లేని బ్రతుకులు ఇది మొయినాబాద్ మండలంలో నిర్మాణాల తీరు - ఈ పాపం పాలకులదా అధికారులదా - పట్టించుకునే నాధుడే కరువు... అధికారుల నివారణ చర్యలు ఎక్కడ**

మొయినాబాద్ మేజర్ న్యూస్ : బతుకుదెరువు కోసం రాష్ట్రాలను దాటి పసికందులను తీసుకొని వచ్చి నిర్మాణాల దగ్గర పని చేస్తూ వారి పిల్లలను సాదుకునే తల్లులకు మొయినాబాద్ మండలంలో అక్రమ నిర్మాణాలు శాపంగా మారాయి ఓ భవన నిర్మాణం దగ్గర సంపులో ముక్కుపచ్చలారని 17 నెలల పసికందు సంపులో పడి మృాఎతి చెందిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది పోలీసులు సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని అప్పారెడ్డి గూడ గ్రామ సమీపంలో హైదరాబాద్ కు చెందిన ఫామ్ హౌస్ లో కొత్తగా నిర్మాణం అవుతున్న భవనం దగ్గర కూలి పని చేసేందుకు చతిస్గడ్ రాష్ట్రం గ్రామం బిలాస్పూర్ నుండి కండే శం కార్తీక్(50) బిస్రం కండి అనే వ్యక్తి రెండు నెలల క్రితం మేస్త్రి పని చేసేందుకు తన కుటుంబంతో కలిసి అప్పారెడ్డి గుడా సమీపంలో గల ఓ ఫామ్ హౌస్ లో కొత్తగా నిర్మాణం అవుతున్న భవనం దగ్గర మేస్త్రి పని చేస్తూ ఉన్నాడు అయితే శనివారం కార్తీక్ తన కోడలు భవనం రెండో అంతస్తులు పనిచేస్తుండగా ఉదయం అందాజా 10 గంటల ప్రాంతంలో అతని మనవడు ఎన్స్ కాండే తండ్రి యోగాస్ కాండే 1.5 సంవత్సరాలు ఆ బాబు భవనం క్రింద ఆడుకుంటూ ప్రమాదవశాత్తు సంపులో పడిపోయాడు అది గమనించిన బాబు తల్లి లబోదిబోమంటూ రోధించడంతో అక్కడ పనిచేస్తున్న వ్యక్తులు బాబులు వెలికి తీసి హుటాహుటిన మండల పరిధిలోని భాస్కర హాస్పటల్ కి చికిత్స నిమిత్తం తరలించారు పరిస్థితి విషమించడంతో అక్కడి నుండి నీలాఫర్ హాస్పిటల్ కి తీసుకెళ్లాలని వైద్యులు సూచించడంతో అక్కడికి తీసుకెళ్లారు చికిత్స పొందుతూ బాబు మృాఎతి చెందాడు బాబు తాత కాండే షం కార్తీక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు.